**0139**

**TS**

**C**

**Total No. of Questions – 10**

**Total No. of Printed Pages – 3**

**Regd. No.** | | | | | | | | | | |

## Part - III
## TELUGU, Paper - I
### (Modern Language)

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

సూచన : ప్రశ్నపత్రము ప్రకారము వరుస క్రమములోనే సమాధానములు రాయండి.

(అ) ఈ క్రింది పద్యములలో ఒక దానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయండి. 1 × 8 = 8

(1) 'ఎన్నడు నిట్టి సాహసము లింక నొనర్పుకు మయ్య ! దుర్జనుం
డన్నన సాహస క్రియల యందుఁ గడంగి నశించుఁ; గావునం
గన్నన తమ్ములన్ దొరలఁ గైకొని యిమ్మలఁ బొమ్ము వీటికిన్;
సన్నుత ! దీని కొండొక విషాదముఁ బొందకుమీ మనంబునన్'.

(2) 'ఘన బాహా బల దుర్ని వార మహిమన్ గంధర్వ వీరుల్ సుయో
ధనుఁ దత్కాంతలఁ దత్సహోదరుల బంధ ప్రాప్తులం జేసి కై
కొని వేపోవుచు నున్న వారదె; రిపుక్షోభంబు గావించి, నీ
యనుజ వ్రాతముఁ గావవే కరుణ నిండారంగ రాజోత్తమా !'

(ఆ) ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించండి. 1 × 4 = 4

(1) మాయా సంగర – – – – – – – – – – – – కౌరవ్య సైన్యంబునన్.

(2) గురు పద సద్మ సద్మ – – – – – – – – – బసవా ! బసవా ! వృషాధిపా.

II. ఈ క్రింది వానిలో మూడింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయుము. $3 \times 4 = 12$

(1) కరుణ సేయ నీకుం దగదే.

(2) గంగ నాకర్షించి కలుషించి క్రోలె.

(3) ఏమని చెప్పుదునిక నీదు కీర్తి.

(4) నా కొలది యెక్కుడు మాటలు వేయినేటికిన్.

(5) మధనపడే మేధావుల శిథిలాశలు చిపురించే రసరాజ్యం లెబొరేటరి.

(6) శాప దగ్దులు కృతస్నానులై.

III. ఈ క్రింది వానిలో ఒక దానికి 25 పంక్తులలో సమాధానము వ్రాయుము. $1 \times 8 = 8$

(1) దుర్యోధనుడు ఘోషయాత్రకు వెళ్ళుటలోని ఆంతర్యమును వివరించండి.

(2) గంగ త్రిపథగయైన తీరును వివరించండి.

(3) మస్తిష్కంలో లెబొరేటరీ కవితలోని దాశరథి అభ్యుదయ భావాలను తెలువండి.

IV. ఈ క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 పంక్తులలో సంగ్రహ సమాధానములు వ్రాయుము. $2 \times 4 = 8$

(1) ఎల్జన కవితా రీతులను వివరించండి.

(2) జహ్నా మహర్షి నుండి గంగను భగీరథుడు ఏ విధంగా విడిపించాడు ?

(3) గంగా నదికి ఆయా పేర్లు ఏ విధంగా వచ్చాయి ?

(4) దాశరథి పేర్కొన్న వైజ్ఞానిక అంశాలను తెల్పండి.

V. ఈ క్రింది వానిలో ఒక దానిని 25 పంక్తులలో సమాధానములు వ్రాయుము. $1 \times 8 = 8$

(1) వీర రాజమ్మ – వీర వనిత ఎట్లా అయ్యిందో తెలువండి ?

(2) పోతన పాండిత్య ప్రకర్షను వివరించండి.

(3) వెట్టి చాకిరి నుండి కడపురం ఏ విధంగా విముక్తి పొందిందో తెలువండి.

VI. ఈ క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 వాక్యాలలో సంగ్రహ సమాధానములు వ్రాయండి. $2 \times 4 = 8$

(1) ప్రాచీన వీరగాథలను పేర్కొనండి.

(2) శ్రీనాథునికి "చెంప పెట్టు" లా తాకిన పద్యాన్ని వివరించండి.

(3) ద్రౌపది కీచకున్ని ఎదిరించిన తీరును తెల్పండి.

(4) సర్వయ్యను పంతులు ఎట్లా హింసించాడు ?

ఈ క్రింది వానిలో రెండింటికి 20 పంక్తుల సమాధానములు వ్రాయుము. **2 × 6 = 12**

(1) కవిని నిర్వచించుము.

(2) కావ్య హేతువులను పేర్కొనుము.

(3) కావ్య ప్రయోజనాలను వ్రాయుము.

(4) కావ్య భేదాలను వివరింపుము.

ఈ క్రింది వానిలో రెండింటికి 20 పంక్తుల సమాధానములు వ్రాయుము. **2 × 6 = 12**

(1) విమర్శ లక్షణాలను తెలుపుము.

(2) విమర్శ భేదాలను వివరించండి.

(3) విమర్శ ప్రయోజనాలను వివరింపుము.

(4) విమర్శకుని లక్షణాలను తెలుపుము.

(అ) ఈ క్రింది వానిలో ఒక దానికి లక్ష్య, లక్షణ సమన్వయము చేయండి. **1 × 5 = 5**

(1) వృత్త్యనుప్రాస

(2) ఉపమాలంకారము

(3) అంత్యాను ప్రాసాలంకారము

(ఆ) క్రింది ఉదాహరణ ఏ అలంకారమో గుర్తించి, లక్షణ సమన్వయం చేయండి. **1 × 5 = 5**

ఆ మేడలు ఆకాశాన్ని ముద్దాడు చున్నవా !

(అ) ఈ క్రింది వానిలో ఒక దానికి లక్ష్య, లక్షణ సమన్వయం చేయండి. **1 × 5 = 5**

(1) ఉత్పలమాల

(2) ఆటవెలది

(3) మత్తేభం

(ఆ) ఈ క్రింది పద్యపాదమునకు గణవిభజన చేసి, యతి, ప్రాసలను గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పుము. **1 × 5 = 5**

భువన హితార్థ తీర్థ భవ భూరుహ శాతకుఠార ధార గా

---